ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న రాజుశర్మ

శత చండీ యాగానికి ఆహ్వానం

కందుకూరు, జనవరి 22 : అమ్మ కృప ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామంలో ఈ నెల 26 నుంచి 28 వరకు శ్రీ మాత వేద విజ్ఞాన ప్రచార పరిషత్ మాత క్షేత్రంలోని రేవల్లి రాజుశర్మ ఆధ్వర్యంలో రుద్ర సహిత, శత చండీ యాగం నిర్వహిస్తున్నారు. ఈ యాగానికి రావాల్సిందిగా మాజీ సర్పంచ్‌లు బాలమణి అశోక్‌ముదిరాజ్, దేవేందర్, ముచ్చర్ల మాజీ సర్పంచ్ లక్ష్మణ్ ముదిరాజ్‌లతో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. వీరి వెంట గ్రామస్తులు దయాకర్, కృష్ణయ్య, నర్సింహ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డికి సైతం ఆహ్వాన పత్రికను అందజేశారు.

సభలను పారదర్శకంగా నిర్వహించాలి

రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి

తుక్కుగూడ మాంఛాల్‌లో నిర్వహించిన వార్డు సభలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

బడంగ్‌పేట, జనవరి 22 : నిజమైన లబ్ధిదారుల జాబితాను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని రంగారెడ్డి కలెక్టర్ సి నారాయణరెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6, 7, 8, 9 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభలకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చినా తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారిచేశారు. అవకతవకలకు తావు లేకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వార్డు సభలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ హేమతల రాజుగౌడ్, వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి, కమిషనర్ వాణిరెడ్డి, మేనేజర్ పర్వతాలు, కౌన్సిలర్లు, తేజస్వీ శ్రీకాంత్ గౌడ్, పద్మ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం

కందుకూరు : మండల పరిధిలోని పులిమామిడిలోని వెంకటేశ్వర్ల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఆలయ చైర్మన్ రాజశేఖర్‌శర్మ ఆయనను కలిసి కల్యాణానికి రావాల్సిందిగా కోరారు. బ్రహోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడానికి దేవాదాయ శాఖ అధికారులతో పాటు, పోలీసులు సహకరిస్తారని పేర్కొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

బడంగ్‌పేట, జనవరి22: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1, 2, 3, 4, 15, 16, 20, 39, 40, 41 డివిజన్లలో జరిగే పలు అభివృద్ధి పనులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి నేడు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జనవరి 22 : విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్-8 డీఈ టి. విష్ణువర్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ అక్బర్‌బాగ్, 11కేవీ బీబీ-కా అల్వా నగర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ హనుమాన్ టెంపుల్, 11కేవీ ఏకలవ్య నగర్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 12:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ఆయా ప్రాంతాలతోపాటు పరిసరా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

యువకుడిపై దాడి.. ఆరుగురిపై కేసు

సైదాబాద్, జనవరి 22 : ఓ యువకుడిపై దాడిచేసి 1,500నగదు, సెల్‌ఫోన్ లాక్కున్న ఘటన సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నరేష్ అనే యువకుడిపై మహ్మద్ ఓవైసీద్దున్ (27), వెంకట పవన్ సాయి శ్రీనిధి (24), మహ్మద్ రాజీ హైదర్(27) దాడికి పాల్పడగా, బుధవారం వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. మహేశ్, రోహిత్, రియాన్ ముగ్గురు యువకులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని, త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. నరేష్ ఫిర్యాదు మేరకు నిందితులను గుర్తించామని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

మహిళ అదృశ్యం

హయత్‌నగర్, జనవరి 22 : ఇంటి నుంచి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తొర్రూరులో మమతా చౌదరి(32), భర్త మదన్ చౌదరి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మమతా చౌదరి ఇంటి వద్దనే ఉంటుంది. భర్త మదన్ చౌదరి బెంగుళూరులో వివాహానికి హాజరయ్యేందుకు వెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో మమతా చౌదరి ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిధులు కేటాయించండి

ఆర్కేపురం, జనవరి 22 : హైదరాబాద్ మహానగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని, జీహెచ్‌ఎంసీల వీధిలైట్లు చెడిపోతేనే వేసే నాథుడు కరువయ్యాడని తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి బీబీఆర్ వేణు అన్నారు. బుధవారం ఆర్కేపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని జీహెచ్‌ఎంసీ ప్రాంతాల్లో వీధి లైట్లు వెలగడం లేదన్నారు. ఇదే విషయాన్ని అధికారులను అడిగితే ఈఈఎస్ఎల్ అనే ఏజెన్సీ మెయింటనెన్స్ చేస్తుందని వారికి బిల్లులు ఆపేయడంతో మూడు నెలల నుంచి ఈ ఏజెన్సీ ఎక్కడ కూడా వీధిలైట్లు కాలిపోయినా, వెలగకపోయినా పట్టించుకోవడం మానేసిందన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు.

గ్రామ సభల్లో నిలదీత

జాబితాల్లో పేర్లు లేవని నిరసన
అర్హులను గుర్తించాలని ప్రజల డిమాండ్

కందుకూరు: గ్రామ సభలో పాల్గొన్న ఎండీవో సరిత

దెబ్బడగూడ గ్రామ సభలో నిలదీస్తున్న మాజీ సర్పంచ్ జంగయ్య

కందుకూరు, జనవరి 22 : మండలంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజలు నిరసలు తెలిపారు. జాబితాల్లో తమ పేర్లు ఎందుకు లేవని ప్రశ్నించారు. బుధవారం దెబ్బడగూడ, జైత్వారం, బైరాగిగూడ, కటికపల్లి, కొత్తూరు, సార్ల రావులపల్లి, ఆకులమైలారం, చిప్పలపల్లి,మురళీనగర్, జబ్బార్‌గూడ, గ్రామల్లో క్లస్టర్ అధికారులు నిర్వహించిన గ్రామ సభలు రసాభాసగా సాగాయి. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, వంటి సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక జాబితాలో తప్పులతడకగా ఉండడంతో నిరసనలు, నిలదీతతో గ్రామ సభలు రణరంగంగా మారాయి. ఆగ్రహిస్తున్న వారిని బుజ్జగించడానికి అధికారులు మరోమారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలిస్తామని అధికారులు చెప్పి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

నిరసన తెలిపిన మాజీ సర్పంచ్

మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామంలో పంచాయతీ కార్యలయం వద్ద ఎంపీడీవో సరిత సమక్షంలో గ్రామ సభ నిర్వహిస్తుండగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ద్యారంగుల జంగయ్య నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి రావడానికి కనీసం రోడ్డు సక్రమంగా లేదని, అనర్హులకు పథకాలను మంజూరు చేస్తున్నారని, అర్హుల పేర్లు జాబితాలో లేవని, అలాంటప్పుడు గ్రామ సభ ఎందుకని అధికారులను ప్రశ్నించారు. గ్రామ సభను వాయిదా వేయాలని పట్టు బట్టారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి గ్రామ సభలోంచి జంగయ్యతో పాటు అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులకు నచ్చజెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి జంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

బడంగ్‌పేట : మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సభల్లో ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు. బడంగ్‌పేట, మీర్‌పేట, తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీల్లో వార్డు సభలకు ప్రజల నుంచి స్పందన కరువైయింది. లబ్ధిదారుల జాబితా తప్పుల తడకగా ఉందని ఆరోపణలు వస్తున్నాయి. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు స్థానం లేకుండా పోయిందని ప్రజలు మండి పడుతున్నారు. వార్డు సభలో బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్లు ఆర్ జ్ఞానేశ్వర్, సరస్వతి, వెంకట్రామ్, వాని రెడ్డి, అధికారులు నాగేశ్వర్‌రావు, వేణుగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రైతు భరోసా అందించాలి

వనస్థలిపురం : అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి కోరారు. బుధవారం సాహెబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు భరోసా గ్రామ సభలో ఆయన మాట్లాడారు. శివారులో ఉన్న రైతులందరినీ గుర్తించి పథకం వర్తింపజేయాలన్నారు. రేషన్ కార్డులపై స్పష్టత లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, వ్యవసాయ శాఖ అధికారి సులేమాన్, సాహెబ్‌నగర్ రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదుగాలి

మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కార్పొరేటర్ అరుణారవీందర్ రెడ్డి తదితరులు

సైదాబాద్, జనవరి 22 : వివిధ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళలకు బుధవారం జన శిక్షణ సంస్థ (హైదరాబాద్) ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళ లంతా తమ వృత్తి నైపుణ్యాన్ని మరింతగా పెంచుకొని అభివృద్ధి చెందాలన్నారు. స్వయం శక్తి ద్వారా ఆర్థికంగా స్థిర పడాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే తమ కుటుంబానికి అండగా నిలుస్తారని అన్నారు. టైలరింగ్, బ్యూటీషన్, జూట్ బ్యాగుల తయారీ వంటి అనేక అంశాల్లో శిక్షణ పొందిన వారందరూ ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించి, శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ హైదరాబాద్ జిల్లా ప్రాజెక్టు అధికారి మాలకొండయ్య, ట్రైనర్లు గీత, శశికళ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన..

సైదాబాద్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ కాలేజ్ లైన్‌లోని సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రాంతినగర్ కాలనీలో సివరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తిచేశామని, రోడ్లను కూడా త్వరలోనే నిర్మిస్తామన్నారు. అదే విధంగా ఆస్మాన్‌ఘడ్ గాంధీనగర్ బస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తరగతి గదుల కొరత, వారి ఇబ్బందులను తొలగించటానికి బి-బ్లాక్‌లోని ఖాళీ క్వార్టర్స్ కేటాయించి వాటిని శుభ్రం చేయించారు. కార్యక్రమంలో స్థానికులు వెంకటశర్మ, దిలీప్, కృష్ణ, జగదీశ్, భానుప్రసాద్, జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మాంసం దుకాణాలపై వెటర్నరీ అధికారుల దాడులు

సైదాబాద్, జనవరి 22 : జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కిల్ పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం వెటర్నరీ అధికారులు ఎన్ ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ ఎంసీ చట్టం 1955 ప్రకారం ట్రేడ్ లైసన్స్‌లు లేని పలు షాపుల యజమానులకు ప్రాసిక్యూట్ చేసి రూ.1,500 జరిమానాలను విధించారు. అదే విధంగా ఐదు కేజీల స్టాంప్‌లేని మాంసం, నల్ల కవర్లను జప్తు చేసినట్లు వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ నెల 31వ తేదీ నాటికి అన్ని చికెన్, మాంసం దుకాణాలు జీహెచ్‌ఎంసీ ట్రేడ్ లైసన్స్‌లను పునరుద్ధరించుకోవాలని, లేకపోతే జరిమానా విధిస్తామని ఆయన పేర్కొన్నారు.

షాపు యజమానికి జరిమానా విధించి రసీదు అందజేస్తున్న వెటర్నరీ అధికారి శ్రీకాంత్ తదితరులు

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

హయత్‌నగర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రసంగిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, జనవరి 22 : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ రహదారి మహోత్సవాలు-2025ను హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై పాఠశాల ప్రాంగణం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మైనర్లు వాహనం నడుపడం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం చేయరాదని, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను, స్కూల్ పిల్లలను తరలించరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఇందిర, ఎంఈవో శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్‌టీవో ఇన్‌స్పెక్టర్ అనూష, నాయకులు పారంద మహేశ్, గోవిందచారి పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

కందుకూరు : ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎండీవో సరిత కోరారు. బుధవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యాధికారి నరసింహ ఆధ్వర్యంలో రహదారి అంశాలపై పాఠశాల విద్యార్థులతో హైదరాబాద్, శ్రీశైలం రహదారిలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని చెప్పారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్సై సైదులు, హెచ్‌ఎం అంజయ్య, నోబుల్ హైస్కూల్ కరస్పాండెంట్ కొండల్ రెడ్డి, ఎంఆర్‌పీ వెంకటేశ్, సీఈటీలు స్వామి, శేఖర్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సిబ్బంది అందుబాటులో ఉండాలి

కందుకూరు, జనవరి 22 : 108వాహన సిబ్బంది ప్రజలకు అత్యసర సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలి జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీకాంత్ తెలిపారు. బుధవారం జిల్లా అధికారి రాంబాబు, డాక్టర్ పృథ్వీరాజ్‌రెడ్డి, టెక్నిషియన్ సాయి కృష్ణ, వెంకటేశ్, నాగరాజు, సిబ్బంది కందుకూరులో అబులెన్స్ ప్రాజెక్టు హెడ్ డాక్టరు భగీశ్ మిశ్రలు అంబులెన్స్ సిబ్బంది పని తీరును పరిశీలించి సిబ్బందికి పలుసూచనలను చేశారు. కార్యక్రమంలో పైలట్ యాదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

26 నుంచి క్రికెట్ టీ-20 పోటీలు

ఆర్కేపురం, జనవరి 22 : గ్రీస్ గైడ్, ఓజోన్ దవాఖాన ఆధ్వర్యంలో ప్రొఫెషనల్ లీగ్ క్రికెట్ టీ-20 పోటీలు నిర్వహిస్తున్నట్లు ఓజోన్ దవాఖాన డైరెక్టర్ డాక్టర్.ఇంద్రాసేనారెడ్డి తెలిపారు. బుధవారం ఓజోన్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గరీబ్ గైడ్, ఓజోన్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. వివిధ వృత్తి నైపుణ్యాదారులు(ప్రొఫెషనల్) ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులు లీగ్ పోటీల్లో పాల్గొనాలని కోరారు. జనవరి 26వరకు క్రికెట్ టోర్నమెంట్ లీగ్ టీం ఎంట్రీలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 26 నుంచి లీగ్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో దవాఖాన డైరెక్టర్, గ్రీస్ గైడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కార్పొరేటర్లు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, పారిశుద్ధ సిబ్బంది తదితరులు

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

ఎల్బీనగర్, జనవరి 22: స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా జీహెచ్‌ఎంసీ సరూర్‌నగర్ సర్కిల్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ చెరువు వద్ద మెగా క్లీన్లినెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటుగా చెరువులను క్లీనింగ్ చేయడం ద్వారా భావితరాలకు ఉపయోగపడేలా చేసేందుకే మెగా క్లీన్ డ్రైవ్ చేపట్టామని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. స్వచ్ఛతకు అందరూ ప్రాధాన్యమివ్వాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజశేఖర్‌రెడ్డి, ప్రేం మహేశ్వర్‌రెడ్డి, శ్రీవాణి, ఉప కమిషనర్లు సుజాత, సేవ ఇస్లావత్, జాయింట్ కమిషనర్ కృష్ణ కుమారి, పున్నానాయక్, రణజిత్, చందన, నగేశ్‌నాయక్, స్వచ్ఛభారత్ మిషన్ బృందం శంకర్, రంజిత్, నరేశ్, అభిషేక్ లతో పాటుగా వివిధ విద్యా సంస్థల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ఆర్కేపురం : వారానికొకసారి నీటి నిల్వ పాత్రలను శుభ్రం చేసి దోమ లార్వాను అరికడదామని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ పేర్కొన్నారు. స్వచ్ఛ్ భారత్ మిషన్ కింద స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ ఎంసీ), సరూర్‌నగర్ సర్కిల్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్ వద్ద మెగా క్లీన్లీనెస్ డ్రైవ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో సరూర్‌నగర్ కార్పొరేటర్ శ్రీవాణి అంజన్ పాల్గొని మాట్లాడుతూ మన పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు నీటి వనరులను సంరక్షించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతలోపం

రాక్ గార్డెన్ ప్రహరీ నిర్మాణానికి రూ.21.70 లక్షలు విడుదల
డస్ట్‌తో ప్రహరీ నిర్మాణం
పునాది తీయకుండానే కట్టడం
అధికారుల పర్యవేక్షణ కరువు

గ్రనేట్ లేకుండానే బేస్ మెంట్ నిర్మాణం

ప్రహరీ నిర్మాణానికి ఉపయోగిస్తున్న డస్ట్

బడంగ్‌పేట, జనవరి22: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో ఉన్న రాక్ గార్డెన్ ప్రహరీ నిర్మాణానికి రూ.21.70లక్షలు కేటాయిస్తూ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈనెల 16న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లతో కలిసి ప్రహరీ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇలా శంకుస్థాపన చేసిన వెంటనే పెన్సింగ్‌ను అటు ఇటూ జరిపి డస్ట్‌తో ప్రహరీ పనులను మొదలు పెట్టారు. పనులు చేస్తున్న క్రమంలో పర్యవేక్షణ చేయాలన్న ఆలోచనను అధికారులు మర్చిపోయారు. నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా అడ్డగోలుగా పనులు చేస్తున్నా అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. పై అధికారుల పర్యవేక్షణ లేక పోవడం వల్లనే ఇదంతా జరుగుతుందన్న చర్చ జరుగుతోంది.

టెండర్ ఇవ్వలేదు..

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న రాక్ గార్డెన్ పనులకు టెండర్ ఇవ్వలేదు. ప్రజా భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి మాత్రమే టెండర్ అయింది. టెండర్ వేయాల్సి ఉంది. రాక్ గార్డెన్ సౌత్, ఈస్ట్‌కు మాత్రమే పనులు చేయాల్సి ఉంది. వెస్టు సైడు ప్రజా భవనం ప్రహరీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. త్వరలో టెండర్ వేస్తాం.

- యాదయ్య, డీఈ

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

సైదాబాద్, జనవరి 22 : మలక్‌పేట నియోజకవర్గం పరిధిలోని ప్రజలకు సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అందజేశారు. పాతబస్తీలోని ఫంజేషాలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన 28మందికి సంబంధించిన రూ.12 లక్షల 39వేల 500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. బస్తీలు, కాలనీల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు, ఇబ్బందులను తన దృష్టికి నేరుగా తీసుకొని వస్తే తక్షణమే పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆయన వెంట చంద్రశేఖర్‌రెడ్డితో పాటుగా నాగోలు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిరంజీవి, హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యంచారి, హయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, నాయకులు రవి ముదిరాజ్, మధుసాగర్ పాల్గొన్నారు.

- ఎల్బీనగర్, జనవరి 22

నేడు జాబ్ మేళా

హయత్‌నగర్, జనవరి 22 : ఈ నెల 23న హయత్‌నగర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమర్థనం ట్రస్టు ఫర్ ది డిసేబుల్డ్ నిరుద్యోగ యువతీ యువకులకు, నిరుద్యోగ దివ్యాంగుల కోసం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగులు టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లోమా, డిగ్రీ, బీజీ, ఏదైనా ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసినవారు అర్హులుగా పేర్కొన్నారు. అర్హులైన వారికి ఐటీ, బీపీవో, డేటా ఎంట్రీ, ఈ-కామర్స్, రిటైల్, హాస్పిటాలిటీ, ఆటోమోటివ్ వాటిల్లో ఉద్యోగవకాశాలు లభిస్తాయని తెలిపారు. అర్హులైన వారు హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు హాజరు కావచ్చని తెలిపారు. పూర్తి వివరాల కోసం రమణ 6364863213, 6364863218, 6364867804లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

గురుకులంలో
దరఖాస్తుల ఆహ్వానం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విద్యాసాగర్

మలక్‌పేట, జనవరి 22 : సైదాబాద్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్-1 ప్రిన్సిపాల్ కె. విద్యాసాగర్ ఆధ్వర్యంలో మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం